ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

ఎదులాపురం, ఆగస్టు 22: ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్ కెమిస్ట్రీ(రసాయన) , ఫిజిక్స్(భౌతిక) ఎన్‌సీసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పెయింటింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జే సంగీత మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలు, అంతరిక్ష రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందన్నారు. విద్యార్థులు పరిశోధనా రంగం వైపు ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జగ్రామ్ అంతర్వేది, అరుణ్‌కుమార్, రమాకాంత్ గౌడ్, మంజుల, శ్రావణి, జోత్స్న, రవి కిరణ్ పాల్గొన్నారు.

గౌరాపూర్ ఉన్నత పాఠశాలలో..

ఇంద్రవెల్లి, ఆగస్టు 22 : జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మండలంలోని గౌరాపూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదిత్య యల్1 రాకెట్ ప్రదర్శనతోపాటు ఇస్రో ప్రయాణంపై ఎగ్జిబిషన్ నిర్వహించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన భారత ఇస్రో ప్రయాణం గురించి ఫొటో ఎగ్జిబిషన్ విద్యార్థులను చాలా ఆకట్టుకున్నది. పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు తొడసం కైలాస్ తన సొంత ఖర్చులతో ఆన్‌లైన్ ద్వారా తేచ్చిన పీఎస్ఎల్‌వీ రాకెట్, మోడల్ వ్యోమోగాములతోపాటు ఇస్రో ఫొటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు దశరథ్, సూరజ్‌కైలేశ్వర్, రాజ్‌మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ఎల్-1 రాకెట్ నమూనాపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు తొడసం కైలాస్

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

ఎదులాపురం, ఆగస్టు 22 : ప్రభుత్వ రంగ స్కీములో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, డైలీ వేజ్, టైం స్కెల్‌లో పని చేస్తున్న మహిళా కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానా కేంద్రంలో నిర్వహించిన వర్క్ షాపులో సీఐటీయూ అఖిల భారత అధ్యక్షుడు డాక్టర్ హేమలత ముఖ్యఅతిథిగా హాజరవగా జిల్లా ప్రతినిధిగా కిరణ్ హాజరై మాట్లాడారు. జిల్లా, పట్టణ, మండల కేంద్రాల్లో ప్రైవేట్ షాపింగ్ మాల్స్ సూపర్ మార్కెట్స్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. పని ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం, పని వేళల కనీసం కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేయడం లేదన్నారు. మహిళా కార్మిక ఉద్యోగుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమస్యలు పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న పాల్గొన్నారు.

అప్పుల బాధతో ప్రైవేట్ ఉపాధ్యాయుడి ఆత్మహత్య

ఎదులాపురం, ఆగస్టు 22 : అప్పుల బాధ భరించలేక ఓ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో జరిగింది. ఆదిలాబాద్‌లోని హౌసింగ్ బోర్డ్‌లో నివాసం ఉంటున్న కుంట ప్రభాకర్(37)అనే వ్యక్తి జైనథ్ మండలంలోని పిప్పరవాడ గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ప్రతి నిత్యం మాదిరిగానే ఈనెల 21న పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అప్పులు ఎలా తీర్చాలనే బెంగతో ఆదిలాబాద్ విమనాశ్రయం మైదానంలో గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ పద్మ తెలిపారు.

దుబాయిలో కోతుల్‌గాం వాసి మృతి

బైంసాటౌన్, ఆగస్టు 22 : మండలంలోని కోతుల్‌గాంకు చెందిన సట్ల నర్సయ్య అనారోగ్యంతో దుబాయిలో మృతి చెందినట్లు గురువారం కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపాధికోసం వెళ్లి కొద్ది రోజులుగా అనారోగ్యం పాలయి మంగళవారం మృతి చెందగా, బుధవారం అతనితో పాటు ఒకే గదిలో ఉంటున్న వ్యక్తి కుటుంబీకులకు సమాచారం అందజేశాడు. ప్రభుత్వం స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా చూడాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నార్నూర్, ఆగస్టు 22 : గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జేసీడీవో ఛాయాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పారిశుధ్య పనులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జాదవ్ విఠల్, పీడీ విశ్వనాథ్, వనిత, సిబ్బంది ఉన్నారు.

ఈ నెల 28న కోట్నాక్ భీంరావు వర్ధంతి

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 22: ఈ నెల 28న నిర్వహించనున్న మాజీ మంత్రి కోట్నాక్ భీంరావు వర్ధంతికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా గిరిజన నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భీంరావు తనయుడు కోట్నాక్ రమేశ్ మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి ఐటీడీఏ సమీపంలోని కోట్నాక్ భీంరావు చౌక్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్ధంతి కార్యక్రమానికి గిరిజన సోదరులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు, జిల్లా అధ్యక్షుడు వెడ్మ కొద్దు, ప్రధాన కార్యదర్శి గేడం నిరంజన్, డివిజన్ అధ్యక్షుడు ఆత్రం ప్రకాశ్, రాయిసెంటర్ జిల్లా సర్‌మేడి మెస్రం దుర్గు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, ఆగస్టు 22: వచ్చే నెల 14, 15, 16 తేదిల్లో హైదారాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంఈవో శంకర్, భూమన్న, పీడీ జమున ఉపాధ్యాయులు పాల్గొన్నారు


IN CINEMAS WORLDWIDE
AUGUST 2వ వారం
K.E.GNANAVELRAJA PRESENTS
VIKRAM
తంగలాన్
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES
విమల్ - బాలానగర్ (Fully Renovatedతో ప్రారంభ చిత్రం)
భ్రమరాంబ - కూకట్‌పల్లి, మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
తాజ్‌మహల్ - ఇ.సి.ఐ.ఎల్
విజేత ఎ/సి - బోరబండ
వైజయంతి - నాచారం
సూపర్ - బాలాపూర్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌